పట్టభద్రుల అభ్యున్నతికి కృషి

మాట్లాడుతున్న అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి

పెద్దపల్లి టౌన్, నవంబర్ 24 : ఉమ్మడి కరీంనగర్,నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లోని పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేయడంతోపాటు, పట్టభద్రుల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వీ నరేందర్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ పలువురు ఉపాధ్యాయులు,పట్టభద్రులు కలెక్టరేట్ నుంచి బస్టాండ్ వరకు, అక్కడి నుంచి నందన గార్డెన్ వరకు బైక్ ర్యాలీ తీశారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో నరేందర్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో విద్యా సంస్థలు ఏర్పాటు చేసి లక్ష్యల మంది విద్యార్థులను ఉన్నంతగా తీర్చిదిద్ధిన ఘనత అల్ఫోర్స్ విద్యా సంస్థలకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులకు గ్రంథాలయాల్లో ఉచితంగా మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయ సంఘాలు, ప్రైవేట్ విద్యా సంస్థల ప్రతినిధు లు ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించారు. ఇక్కడ గాయత్రి విద్యా సంస్థల అధినేత యెల్లంకి శ్రీనివాస్, తానిపర్తి తిరుపతిరావు, డిగ్రీ కళాశాల అసోసియేషన్ ఉమ్మడి జిల్లా నాయకులు సతీశ్‌కుమార్, రవీందర్‌రెడ్డి, జూనియర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ప్రభాకర్‌గౌడ్, అక్కపాక తిరుపతి, స్వామి వివేక్‌పటేల్ పాల్గొన్నారు.

రైతుల ఆకాంక్ష మేరకు పత్తిపాక రిజర్వాయర్

పత్తిపాక రిజర్వాయర్‌లో నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

- త్వరలో డీపీఆర్ కోసం సమగ్ర సర్వే
- రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

ధర్మారం, నవంబర్ 24 : పత్తిపాక శివారులో రైతుల ఆకాంక్ష మేరకు నూతనంగా రిజర్వాయర్ నిర్మాణం చేపడుతున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. పత్తిపాక శివారులో నిర్మించే రిజర్వాయర్ ప్రతిపాదిత స్థలాన్ని నీటిపారుదల శాఖ సీఈ సుధాకర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, రామగుండం, పెద్దపల్లి ఎమ్మెల్యేలు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, చింతకుంట విజయరమణారావుతో కలిసి మంత్రి శ్రీధర్‌బాబు పరిశీలించారు. అక్కడ రైతులతో శ్రీధర్‌బాబు మాట్లాడారు. అదే విధంగా డీపీఆర్ పూర్తయిన తర్వాత రిజర్వాయర్ నిర్మాణంలో కోల్పోయే అటవీశాఖ భూముల గురించి కేంద్ర ప్రభుత్వ అటవీ మంత్రిత్వ శాఖ నుంచి అనుమతులు తీసుకోవడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నందిమేడారంలోని నంది పంపుహౌస్ వద్ద పత్తిపాక రిజర్వాయర్ గురించి నీటి పారుదల శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు, ఆర్డీవో బి. గంగయ్య, నీటిపారుదల శాఖ ఈఈలు శ్రీధర్, రమేశ్, జిల్లా అటవీశాఖ అధికారి శివయ్య, రేంజి అధికారి నాగయ్య, డిప్యూటీ రేంజ్ అధికారి స్వాతి, ఏఎంసీ చైర్మన్ లావుడ్యా రూప్ల నాయక్, వైస్ చైర్మన్ అరిగే లింగయ్య, పత్తిపాక సింగిల్ విండో చైర్మన్ నోముల వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

నేడు కేశోరాం సిమెంట్ కర్మాగారంలో సమ్మె

- మొదటిసారిగా బోనస్ కోసం సమ్మె
- స్పందించని యాజమాన్యం.. కార్మికుల్లో అసంతృప్తి

పాలకుర్తి, నవంబర్24: బసంత్‌నగర్ కేశోరాం సిమెంటు కర్మాగారంలో పర్మినెంటు, కాంట్రాక్టు కార్మికులు మొదటిసారిగా దీపావళి బోనస్ కోసం సమ్మెకు సిద్ధమయ్యారు. నెల నుంచి గుర్తింపు సంఘాల అధ్యక్షులు, ప్రధానకార్యదర్శిలు, కార్యవర్గసభ్యులు సైతం పలుమార్లు బోనస్ కోసం స్థానికంగా పలురకాలుగా ఆందోళన చేసినా యాజమాన్యం స్పందించడం లేదు. దీంతో కాంట్రాక్టు కార్మికసంఘం అధ్యక్షుడు కౌశిక హరి, పర్మినెంటు కార్మికసంఘం అధ్యక్షుడు బయ్యపుమనోహార్‌రెడ్డి కార్మికుల మద్దతుతో సమ్మెకు సిద్ధమయ్యారు. సోమవారం నుంచి కర్మాగారంలో సమ్మేచేస్తామని ప్రకటించారు. గుర్తింపు కార్మికసంఘాల అధ్యక్షుడు సమ్మే పిలుపునివ్వడంతో ప్రత్యామ్నయం కోసం యాజమాన్యం ఏర్పాట్లుచేస్తుంది. గడిచిన 40 ఏళ్లుగా కేశోరాం సిమెంటు కర్మాగారం చరిత్రలో బోనస్ కోసం ఇంతవరకు ఎలాంటి సమ్మె చేయలేదు. పర్మినెంటు కార్మికులకు, కాంట్రాక్టు కార్మికులకు సేడెంలోని వాసవదత్తా సిమెంట్ కర్మాగారంలో వేతనాలు, బోనస్ ఇచ్చినట్లే ఇక్కడి కార్మికులకు సైతం ఇవ్వాలని డిమాండ్ చేస్తు, పలురకాల ఆందోళన చేస్తున్నారు. ఇటీవల కంపెనీ యాజమాన్యం మారడంతో కార్మికులకు బోనస్ చెల్లింపు విషయంలో చిక్కు వచ్చింది. గత కర్మాగారం యాజమ్యాం నడిపినట్లు స్థానికంగా నడుపాలని గుర్తింపు సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నప్పటికిని అధికారులను ఎలాంటి స్పందన లేదు. దీంతో సోమవారం నుంచి పర్మినెంటు, కాంట్రాక్టు కార్మికులు అందరు సమ్మే చేపట్టాలని గుర్తింపు సంఘాల అధ్యక్షుడు ప్రకటించారు.

కేశోరాంలో ఉత్కంఠ..ప్రత్యామ్నయం ఎలా

దీపావళి బోనస్ కోసం పర్మినెంటు కాంట్రాక్టు కార్మికులు గత నెలరోజులుగా నిరసన చేస్తున్నారు. సెడెం ఫ్యాక్టరీ మాదిరిగా 51000 రూపాయలు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేస్తు ఆందోళన చేస్తున్నారు. కార్మికుల సమ్మేతో కర్మాగారంలో ఉత్పత్తికివిఘాతం కలుగకుండా, ప్రత్యామ్నయంగా పలువురు వర్కర్ల ద్వార అత్యవసరమైన పనులు జరిగేందుకు, ఏర్పాటుచేస్తున్నారు.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం...ప్రజలకు శాపం

రోడ్డుపై నిలిచిన నీరు

కోల్‌సిటీ, నవంబర్ 24: నగరంలోని 26వ డివిజన్ పరిధి దుర్గానగర్‌లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా రోడ్డు నిర్మాణం సక్రమంగా జరగలేదని డివిజన్ ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్డు నిర్మాణం సమయంలో సరైన ప్రమాణాలు పాటించలేదని ఆరోపిస్తున్నారు. దీనితో రోడ్డుపైనే ఇండ్ల ముందు నీరు ఎక్కడికక్కడే నిలిచిపోతుంది. రోడ్డు నిర్మాణం ఎత్తు, వంపులతో ఉండటంతో భవిష్యత్‌లో వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉండటంతో డివిజన్ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రోడ్డు నిర్మాణం లోపాన్ని కూడా బల్దియా ఇంజనీరింగ్ అధికారులు గుర్తించలేదు. కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల భవిష్యత్‌లో ఆ రోడ్డు మూలంగా సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుందని స్థానికులు వాపోతున్నా రు. ఇళ్ల నుంచి బయటకు వచ్చే నీరు రోడ్డు మీదుగా కాలువలో కలవకుండా రోడ్డును సరైన ప్రమాణాలు పాటించకుండా ఎత్తు వంపులుగా నిర్మించడం ఎక్కడినీరు అక్కడే నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఇలాగైతే వర్షాకాలంలో ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి ఉంటుందని వాపోయారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ స్పందించి రోడ్డు ను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని డివిజన్ ప్రజలు కోరారు.

జల్సాల కోసం దొంగతనాలు

నిందితుడి అరెస్టు చూపిస్తున్న పోలీసులు

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 24: జల్సాల కోసం దొంగతనాలకు పాల్పడుతున్న గోదావరిఖని రమేశ్‌నగర్‌కు చెందిన ఐత వెంకటేశ్‌ను అరెస్ట్ చేసినట్లు గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ఆదివారం పోలీ స్టేషన్‌లో సీఐ అరెస్ట్ వివరాలను వెల్లండించారు. వెంకటేశ్ మద్యం అలవాటుతో జల్సాల కోసం చోరీలకు పాల్పడగా పట్టుకోని అతని వద్దనుంచి రెండు బంగారు బ్రాస్లెట్స్, జత వెండి పట్టీలు, రెండు జతల వెండి కడియాలు, రెండు వెండి గొలుసులను స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. నేరస్తుని నేప థ్యం అసవసరం ఉన్న వారికి కారు నడుపుకుంటూ వచ్చిన డబ్బులతో జల్సాచేయడం, మద్యం తాగడం కోసం అప్పులు చేయడం, చేసిన అప్పుబాకీ చెల్లింపునకు మధ్యాహ్నం సమయంలో తాళం వేసిన ఇండ్లను గమనించి రాత్రిపూట చోరీలు చేయడం, వచ్చిన డబ్బులతో జల్సాలు చేయడం అలవాటు చేసుకున్నాడు. ఈ నెల 14న స్థానిక ద్వారకనగర్‌కు చెందిన సింగరేణి ఉద్యోగి చిలకలపల్లి రమేశ్ ఇంట్లో చోరబడి బీరువా పగులగొట్టి నాలుగు తులాల బంగారు అభరణాలు, 30 తులాల వెండి అభరణాలు ఎత్తుకెళ్లి తాకట్టు పెట్టి వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తుండగా సాంకేతిక పరిజ్ఞానంతో వెంకటేశ్ దొంగతనం చేసినట్లుగా నిర్ధారణతో కేసునమోదుతో రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వివరించారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ భూమేశ్, కానిస్టేబుల్ క్రైమ్ టీమ్ శ్రీనివాస్, వెంకటేశ్‌ను సీఐ అభినందించారు.

ట్రాఫిక్ డ్యూటీ నిర్వహిస్తున్న మందుబాబులు

మందుబాబులకు ట్రాఫిక్ డ్యూటీ

పెద్దపల్లి టౌన్, నవంబర్24: పెద్దపల్లి సర్కిల్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన మందుబాబులకు పెద్దపల్లి న్యాయమూర్తి మంజుల జరిమాన విధించడంతోపాటు రెండు రోజులు ట్రాఫిక్ డ్యూటీ చేయాలని ఇద్దరూ వ్యక్తులను ఆదేశించారు. దీంతో శని, ఆదివారాల్లో పెద్దపల్లి పట్టణంలోని కమాన్ ట్రాఫీక్ సిగ్నల్స్ వద్ద, బస్టాండ్ ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద డ్యూటీ చేశారని తెలిపారు. దాదాపు 17 మంది మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడినట్లు పేర్కొన్నారు. వీరికి న్యాయమూర్తి మంజుల జరిమానగా రూ. 20,400, అధికంగా మద్యం సేవించి వాహనం నడిపిన సూల్తానాబాద్ మండలం మంచిరామి గ్రామానికి చెందిన ఆవుల రమేశ్, వెయ్యి జరిమానతోపాటు పెద్దపల్లికి చెందిన శ్రీనివాస్‌లకు రెండు రోజుల పాటు ట్రాఫిక్ డ్యూటి చేయాలని ఆదేశించారని దీంతో శని, ఆదివారాలు ట్రాఫిక్ డ్యూటి చేశారని సీఐ అనిల్‌కుమార్ వివరించారు. ప్రజల ప్రాణాలు కాపాడడం కోసం నిత్యం డ్రైంక్ అండ్ డ్రైవ్ కోనసాగిస్తామని తెలిపారు.

పరామర్శ

కాల్వశ్రీరాంపూర్, నవంబర్24: కూనారం గ్రామానికి చెందిన కోడూరి రత్నమ్మ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఇక్కడ మాజీ ఎంపీపీ నూనేటి సంపత్, పీఏసీఎస్ చైర్మన్ గజవెల్లి పురుషోత్తం, మాజీ ఎంపీటీసీ కొట్టూరి రమారాజమల్లు, నాయకులు ఉన్నారు.

పెద్దపల్లి రూరల్, నవంబర్ 24: గుర్రాంపల్లికి చెందిన అభినవ్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన తండ్రి తిరుమల్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పరామర్శించారు.అభినవ్‌రెడ్డి మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సంతాపం వెలిబుచ్చారు.

ఘనంగా ఎన్‌సీసీ డే

పెద్దపల్లి రూరల్, నవంబర్ 24: పెద్దకల్వలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం ఎన్‌సీసీ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కేడెట్లు చేసిన నృత్యాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనర్సయ్య మాట్లాడారు. ఎన్‌సీసీలో ఉన్న ప్రతి విద్యార్థికి నాయకత్వ లక్షణాలతో పాటు సేవా గుణాలు అలవడుతాయన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు పరిశీలన

పెద్దపల్లి రూరల్, నవంబర్ 24: పెద్దకల్వలలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జిల్లా సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి సోమారపు లావణ్య ఆదివారం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. ఇక్కడ ఈ మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, పొల్సాని సంపత్‌రావు, ఒల్లె తిరుపతి, మాధవ్ పాల్గొన్నారు.

ఎన్టీపీసీలో ఎస్‌జీఎఫ్ కరాటే టోర్నమెంట్

జ్యోతినగర్, నవంబర్ 24: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి కరాటే టోర్నమెంట్ పోటీలు ఆదివారం ఎన్టీపీసీలోని టీవీ గార్డెన్‌లో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.రాష్ట్ర వ్యాప్తంగా 300మంది విద్యార్థినీ విద్యార్థులు టోర్నమెంట్‌కు హాజరయ్యారు. గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో 24మంది ప్రథమ స్థానంలో గెలుపొందారు. ఇందులో 13మంది బాలురు , 11మంది బాలికలు ఉన్నారు. వీరు జాతీయ స్థాయి ఎస్‌జీఎఫ్ కరాటే టోర్నమెంట్‌కు ఎంపికయ్యారు. వీరికి ఏసీపీ రమేశ్ జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఇక్కడ జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పీఎం షేక్, సింగరేణి ఆర్జీ-1 సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పుల సురేందర్ , రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శోభారాణి,కరాటే మాస్టర్లు తగరపు శంకర్, శ్రీనివాస్, వడ్డేపల్లి సురేశ్, నాగరాజు ఉన్నారు.

రేపు బీఆర్ఎస్ సమావేశం

గోదావరిఖని, నవంబర్ 24: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం 11గంటలకు బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పేర్కొన్నారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి, మంథని నియోజకవర్గాల ఇన్‌చార్జిలు దాసరి మనోహర్‌రెడ్డి, పుట్ట మధూకర్‌హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ నెల 29వ తేదీ కేసీఆర్ చెపట్టిన నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజుగా 29న జరిగే దీక్ష దివాస్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఆదివరాహ క్షేత్రంలో భక్తుల సందడి

కమాన్‌పూర్, నవంబర్ 24:మండల కేంద్రంలోని ఆదివరాహ స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. స్వామివారికి భక్తులు తమ కోరికలు నెరవేర్చాలని అభిషేకాలు చేస్తూ ముడుపులు కట్టారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

కొనుగోలు కేంద్రాల ప్రారంభం

పెద్దపల్లి రూరల్, నవంబర్ 24: అప్పన్నపేట సింగిల్ విండో పరిధిలోని రంగాపూర్, దేవునిపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే విజయరమణారావు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, డైరెక్టర్‌లతో కలిసి ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో చైర్మన్ చింతపండు సంపత్ కుమార్, డైరెక్టర్లు, మాజీ ఉపసర్పంచ్‌లు బొక్కల సంతోష్, తలారి స్వప్న సాగర్, మాజీ జడ్పీటీసీ బండారి రామ్మూర్తి, గంట రమేశ్, వెంకటేశం, గొడ్డేటి రాజయ్య యాదవ్ పాల్గొన్నారు.

యాంటీ బయోటిక్స్‌పై అవగాహన ర్యాలీ

పెద్దపల్లి, నవంబర్24: అతిగా యాంటీ బయోటిక్స్ మందులు వాడొద్దని డీఎంహెచ్‌వో అన్న ప్రసన్న కుమారి సూచించారు. ప్రపంచ యాంటీ మైక్రోబియల్ నిరోధకత వారోత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా కేంద్రంలో ఆదివారం అవగాహన ర్యాలీ తీశారు. స్థానిక జిల్లా దవాఖాన వద్ద డీఎంహెచ్‌వో ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యులు రవి కిరణ్, శ్రవణ్, మమత, రామకృష్ణ, కిరణ్, అనిల్ సిబ్బంది వెంకటేశ్వర్లు రాజేష్, పెద్దపల్లి యూపీహెచ్‌సీ, రాగినేడు,రాఘవపూర్ పీహెచ్‌సీ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

2ఏ ఏఐటీయూసీ పిట్‌కమిటీ ఎన్నిక

గోదావరిఖని, నవంబర్ 24: జీడీకే 2ఏ ఇంక్లైన్ ఏఐటీయూసీ పిట్ కమిటీ ఎన్నున్నారు. ఆదివారం స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన పిట్ కమిటీల డెలిగేట్‌ల సమావేశంలో 20 ఇంక్లైన్ పిట్ కమిటీ సెక్రటరీగా కారంపూడి వెంకన్న, అసిస్టెంట్ సెక్రటరీగా షేక్ అజీంపాష, కమిటీ సభ్యులుగా సిద్ధమాళ్ల రాజు, నాయిని శంకర్, గోడిశాల నరేశ్‌ను ఎన్నుకున్నట్లు సమావేశం ప్రకటించింది. ఇక్కడ ఏఐటీయూసీ ఉప ప్రధానకార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి ఉపాధ్యాక్షుడు మాదన మహేశ్, సంకె అశోక్, రంగు శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, నాగేందర్, రవీందర్, బలుసు రవి, తదితరులు ఉన్నారు.

ఘనంగా కార్తీక మాస వన మహోత్సవం..

కమాన్‌పూర్, నవంబర్ 24 : జూలపల్లి పంచాయతీ పరిధి ఆదర్శ నగర్‌లో గల సానా గార్డెన్‌లో కార్తీక మాస వనహోత్సవాన్ని ఆదివారం కమ్మ కులబాంధవులు ఘనంగా నిర్వహించారు. జిల్లాలో గత 50 ఏళ్లుగా నివసిస్తున్న ఆంధ్ర నుంచి వలస వచ్చిన కమ్మ కులబాంధవుల ఆధ్వర్యంలో మహోత్సవాన్ని జరిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న కమ్మ కులస్తులు సుమారు 250 మంది వన మహోత్సవం నిర్వహించి వన భోజనాలు చేశారు. ఇందులో భాగంగా ఉసిరి చెట్టు పూజలు చేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా గార్డెన్ అధినేత సానా రామకృష్ణారెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కమ్మ కులస్తుల రాష్ట్ర సంఘం కమిటీ సభ్యుడు వేణుగోపాల్, శావ నర్సింహారావు, పెద్దపల్లి జిల్లా కమిటీ మన్నె రవికుమార్, కంటిపూడి రామకృష్ణ, ముప్పారపు శ్రీనివాస్, యార్లగడ్డ వెంకట రాంబాబు, కట్ట రామారావు, వెంకటరమణ, గుడవర్తి గోవిందు, పెండ్యాల రాంబాబు, సూర్యదేవర జ్యోతి, వెంకటేశ్వర్‌రావు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి స్పందన

ఓదెల, నవంబర్24: ఓదెల మండల కేంద్రంలోని వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో మాజీ ఎంపీటీసీ బోటకుంట శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. లయన్స్ క్లబ్ విజన్‌కేర్ వ్యవస్థాపక అధ్యక్షుడు పూదరి దత్తాగౌడ్ సహకారంతో నిర్వహించిన వైద్య శిబిరంలో 250 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, 52 మందికి కంటి పొరలు ఉన్నాయని నిర్ధారించారు. వారికి చల్మెడ ఆనందరావు దవాఖాన లో ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామని బోటకుంట శంకర్ తెలిపారు. కార్యక్రమంలో నేత్ర వైద్యనిపుణులు లగిశెట్టి వంశీ, డాక్టర్ సర్వర్ లు ఉన్నారు.

పరామర్శ

సుల్తానాబాద్ రూరల్,నవంబర్24: కనుకుల మాజీ ఉపసర్పంచ్ షామీమ్-అఫ్జల్ తండ్రి మహమ్మద్ అంకూస్ ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదివారం పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ రామగిరి మండల అధ్యక్షుడు సంకేశి రవీందర్, రామగిరి మాజీ వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి-భాస్కర్, కనుకుల మాజీ సర్పంచ్ రౌతు బాపన్న, నాయకులు కాందురి వాసు, ఖాజామియా, మజీద్, సలీం, రజాక్, రసూల్, ఇబ్రహీంలతో పాటు తదితరులు ఉన్నారు. అలాగే బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్ల మనోహర్ రెడ్డి కూడా పరామర్శించారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

జ్యోతినగర్, నవంబర్ 24: మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కే భూపాల్ పిలుపునిచ్చారు. సీపీఎం పెద్దపల్లి జిల్లా మూడో మహాసభలు ఎన్టీపీసీలోని ఏచూరి ప్రాంగణం లక్ష్మీకేశవ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించగా, రెండోరోజు ఆదివారం జరిగిన ముగింపు మహాసభకు భూపాల్ వక్తగా పాల్గొని మాట్లాడారు. కులమతాల మధ్య, ప్రాంతాల మధ్య అనేక చిచ్చులు పెడుతూ బీజేపీ, ఆర్ఎస్ఎస్ హిందూ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాయని ఆరోపించారు. ముందుగా పార్టీ సీనియర్ నాయకుడు ఎన్ భిక్షపతి మహాసభల జెండాను ఎగుర వేశారు. రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు టీ జ్యోతి, కే భూపాల్ అమరులైన మల్లు స్వరాజ్యం, సీతారాం ఏచూరి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. సంతాప తీర్మాణంతో రెండు నిమిషాలు మౌనం పాటించారు. జిల్లా కమిటీ సభ్యుడు నాంసాని శంకర్ అధ్యక్షతన జరిగిన మహాసభలో జిల్లా కార్యదర్శి వై యాకయ్య, కార్యదర్శి వర్గసభ్యులు ముత్యంరావు, మహేశ్వరి, వేల్పుల కుమారస్వామి, ఎం రామాచారి, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రాజారెడ్డి, నాయకులు గీట్ల లక్ష్మారెడ్డి, మెండె శ్రీనివాస్, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నాయకురాలు శైలజ, న్యాయవాది మేకల మల్లేశం యాదవ్, ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

27న సులభ్ కార్మికుల ధర్నా

రామగిరి, నవంబర్ 24: ఈనెల 27న కొత్తగూడెం ప్రధాన కార్యాలయం ఎదుట సులభ్ కార్మికుల ధర్నాను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. సింగరేణి వ్యాప్తంగా సుమారు 200 సులభ్ కాంప్లెక్స్‌లను సింగరేణి హ్యాండ్ వార్‌లో సులభ ఇంటర్నేషనల్ సంస్థకు ఇచ్చారనీ, ఒక్కో కాంప్లెక్స్‌కు సుమారు రూ.25వేలు యాజమాన్యం సంస్థకు చెల్లిస్తుందనీ, కానీ ఇక్కడ పని చేస్తున్న కార్మికునికి రూ.15వేలు మాత్రమే ఇచ్చి ఏలాంటి చట్టబద్ధత హక్కులు కల్పించడం లేదన్నారు. ఈ సమస్యల పరిష్కారంకు 27న కొత్తగూడెంలో జరిగే ధర్నాకు తరలిరావాలని కోరారు. కార్యకమంలో నాయకులు సారయ్య, పుష్ప తదితరులున్నారు.

సెపక్ తక్రా ఉపాధ్యక్షుడిగా పూదరి

రామగిరి, నవంబర్ 24: సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నాగెపల్లికి చెందిన పూదరి సత్యనారాయణ ఎంపికయ్యారు. ఆదివారం ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కానుగంటి సురేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా పిక్కల శ్రీనివాస్ రెడ్డి ఎంపిక కాగా, ఉమ్మడి జిల్లా నుంచి ఉపాధ్యక్షునిగా పూదరి సత్యనారాయణ తోపాటు సంయుక్త కార్యదర్శిగా విజయభాస్కర్‌రెడ్డి ఎంపికయ్యారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
BUSINESS OFFER
★సిబిల్ స్కోర్ పెంచబడును ఇంటి పై లోన్ / ఓపెన్ ప్లాట్ లోన్ / బిజినెస్ లోన్/పర్సనల్ లోన్ సంప్రదించండి: పెద్దపల్లి సెల్: 9346756075
NTK-325450

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ఆప్మెల్‌ను తెలంగాణకే అప్పగించేలా చర్చించాలి

గోదావరిఖని, నవంబర్ 24: సింగరేణి అనుబంధ సంస్థ ఏపీ హెవీ మిషనరీ, ఇంజినీరింగ్ లిమిటెడ్(ఆప్మెల్)ను కేంద్రం జోక్యం చేసుకొని తెలంగాణకు అప్పగించేలా ఈ నెల 28న జరుగు సింగరేణి స్ట్రక్చర్ సమావేశంలో చర్చించాలని డీహెచ్‌పీఎస్ నాయకులు మద్దెల దినేశ్ పేర్కొన్నారు. ఆదివారం భాస్కర్‌రావు భవనంలో గుర్తింపు సంఘం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సీతారామయ్య, రాజ్‌కుమార్‌లకు వినతి పత్రం అందజేశారు. అలాగే సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆర్జీ-1 అధ్యక్షుడు ఎంఏ గౌస్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై చర్చించాలన్నారు. స్కిల్డ్ కార్మికులకు సెమీ స్కిల్డ్, హైస్కిల్డ్ వారికి స్కిల్డ్ వేతనాలు చెల్లించడంతో వారు ఆర్థికంగా నష్టపోతున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడ నాయకులు ఏర్రల రాజయ్య, శ్రీనివాస్, లెనిన్, రమేశ్‌కుమార్,గౌస్, ప్రసాద్ ఉన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు కనగర్తి విద్యార్థులు

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ఓదెల, నవంబర్24: అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జూనియర్ కళాశాలలో జరిగిన జిల్లా క్రీడల్లో జడ్పీ హైస్కూల్ కనగర్తి విద్యార్థులు ప్రతిబ కనబరిచి రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు ఎంపికయ్యారు. అనవేన అర్చన, తాళ్లపెల్లి రాజ్‌కుమార్, ముద్దమల్ల అజయ్ కుమార్ ప్రతిభ చూపి డిసెంబర్1న మంచిర్యాల లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటున్నట్లు హెచ్ఎం రమేశ్ తెలిపారు. పథకాలు సాధించిన విద్యార్థులను పలువురు అభినందించారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత..

ధర్మారం, నవంబర్ 24 : జూలపల్లి జడ్పీ హైస్కూల్ 1993-94 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు తోటి స్నేహితుడి కుటుంబానికి చేయూతనందించారు. తమ స్నేహితుడైన ధర్మారం మండలం కటికెనపల్లి గ్రామానికి చెందిన పెసరి స్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో మిత్రులందరూ కలిసి రూ. 43 వేలు, కోనరావుపేటకు చెందిన మిత్రుడు గణేష్ మరో రూ. 25వేలు విరాళాలు సేకరించారు. ఆ మొత్తం మొత్తం రూ. 68,800లను స్వామి కుటుంబసభ్యులకు అందజేశారు. ఇక్కడ స్వామి, భూపల్లి భీమేష్, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, నూతి మల్లన్న, ఇప్పనపెల్లి గణేశ్, సిలివేరు మహేశ్, వడ్లూరి గంగాధర్, పల్లాటి వెంకటరమణ, ములుకల్ల సంతోష్‌చారి, పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి, దేవసాని శ్రీనివాస్, సంకెడ్ల చంద్రమౌళి, చుంచుల సది, బత్తిని రవి, పెసరి రాజయ్య, బోనగిరి వెంకటేశం ఉన్నారు.

బాధితురాలికి సాయం

కొత్తూరులోని రేషవేణి రజితకు దాతలు రూ. 10వేలు సాయం అందించారు. కొన్ని రోజుల నుంచి రజిత అనారోగ్యంతో బాధపడుతున్నది. చికిత్స చేయించుకునే స్థోమత లేక ఇంటి వద్దనే ఉంటుంది. గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ యాదవ్ రూ. 5వేలు, మాజీ సర్పంచ్ తాళ్ల మల్లేశం గౌడ్ రూ. 5వేలు ఆదివారం రజిత కుటుంబసభ్యులకు అందజేశారు. ఇక్కడ మాజీ సర్పంచ్ మద్దెల నర్సయ్య, పులకొల్ల లింగమూర్తి, రేషవేణి కొమురయ్య, రేషవేణి రాజేశం, నెరువట్ల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సదర్....సయ్యాట..

గోదావరిఖని చౌరస్తాలో దున్నరాజుల విన్యాసం

కోల్‌సిటీ, నవంబర్24: గోదావరిఖనిలో తొలిసారిగా సదర్ వేడుక అట్టహాసంగా జరిగింది. రామగుండం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి సదార్ వేడుకల్లో భాగంగా హర్యాన నుంచి తీసుకవచ్చిన దున్న రాజుల విన్యాసుల ప్రదర్శనలు అలరించాయి. యాదవ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

ధర్మారం, నవంబర్ 24 : డిసెంబర్ ఒకటో తేదీన మాల మహానాడు ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో వర్గీకరణకు వ్యతిరేకంగా నిర్వహించే వర్గీకరణ మాలల సింహ గర్జనను జయప్రదం చేయడానికి కృషి చేస్తామని మాల, మాల ఉపకులాల జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని మాల సంఘం భవనం వద్ద సంఘం నాయకులు ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాల-మాల ఉపకులాల జేఏసీ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా ఓరెం చిరంజీవి, కో-కన్వీనర్లుగా ఐత వెంకటస్వామి, దేవి కిషోర్, గందం రాజయ్య, పొనగంటి కిషన్, బండి సురేష్, బొంతల నర్సింగం, గంధం మహిపాల్, తాళ్ల తిరుపతి ఎన్నికయ్యారు. సమావేశంలో నాయకులు కాడే సూర్యనారాయణ, దేవి జనార్దన్, దేవి రాజలింగయ్య, గౌరి ఎల్లయ్య, పాక వెంకటేశం, బొల్లం మల్లేశం, గంధం నారాయణ, బొడ్డు రాములు, భారత స్వామి, దేవి లక్ష్మీరాజం, పెంచికల మల్లేశం పాల్గొన్నారు.

పాలకుర్తి, నవంబర్24: బసంత్‌నగర్‌లో ఆదివారం మాల సంఘం నాయకులు వేల్పులరాజ్‌కుమార్ ఆధ్వర్యంలో చలో మాల సింహగర్జన పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు మేరుగు కుమార్, నూకల దయాకర్, కోలా ప్రసాద్, తిగుట్ల కృష్ణ, సంకేన్ల రాజ్‌కుమార్, దేవీ అంజనేయులు, రావుల సందీప్, గజ్జెల్లి సతీశ్, కాసర్ల కిరణ్, నందిశ్యాం తదితరులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్, నవంబర్ 24: మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద మాల సంఘం నాయకులుఅంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం చలో హైదరాబాద్ పోస్టర్లను విడుదల చేశారు. నాయకులు కొవ్వూరి వేణు, జంజర్ల జ్ఞాని, దార మధు, దాసరి రామస్వా మి, రాజనర్సు, లక్ష్మీమల్లు, కనకయ్య మట్ట నర్సయ్య రాజ య్య, భూపెల్లి మల్లేశ్, గంధం కృష్ణ, నర్సయ్య, రాజనర్సు, మట్ట శంకర్, కొండాల్, మంగ సంతోష్, మేరుగు కుమార్ పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి

ముత్తారం, నవంబర్ 24: అడవిశ్రీరాంపూర్‌కు చెందిన మేకల రాయమల్లమ్మ(105) ఆదివారం మృతి చెందింది. ఆమెకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.105 ఏళ్ల వయసులో కూడా సొంతంగా ఆమె పనులు చేసుకొనేది అని తెలిపారు.